# కేంద్ర జలశక్తి అధికారులకు క్షేత్ర స్థాయి అధికారులు సహకరించాలి : జిల్లా కలెక్టర్ నిఖిల



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నిఖిల

**వికారాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
కేంద్ర జలశక్తి అధికారులు చేపట్టిన పనులకు క్షేత్ర స్థాయి అధికారులు సహకరించాలని జిల్లా కలెక్టర్ నిఖిల ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో జలశక్తి అభియాన్ సెంట్రల్ టీమ్ పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో డీఆర్‌డీఏ, ఇరిగేషన్, అటవీశాఖ, పంచాయితీరాజ్ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలో చేపట్టిన నీటి సంరక్షణ, హరితహారంలో నాటిన మొక్కలు, హరితహారం నర్సరీలు, అవెన్యూ ప్లాంటేషన్, ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, అమృత్ సరోవర్, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, ఉపాదిహామీ పనులపై జల్‌శక్తి అభియాన్, సభ్యులకు వివరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చూసిన కేంద్ర జలశక్తి అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జల్‌శక్తి అభియాన్ డైరెక్టర్, నోడల్ ఆఫీసర్ రాకేష్ కటారియా, శాస్త్రవేత్త ప్రతాప్‌సింగ్ సోలాంకి, డీఆర్‌డీఓ కృష్ణన్, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, డీపీఓ మల్లారెడ్డి, జిల్లా భూగర్భ జల వనరులశాఖ అధికారి దీపారెడ్డి, జిల్లా వైద్య అధికారి పాల్వాన్‌కుమార్, డీఈఓ రేణుకాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు అధికారులు వెంటనే స్పందించాలి

**-మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో 39వినతుల స్వీకరణ**

**-జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, జాన్‌శ్యాంసన్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 12, ప్రభాతవార్త**
ప్రజావాణి ఫిర్యాదులకు జిల్లా అధికారులు వెంటనే స్పందించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, జాన్‌శ్యాంసన్‌లు స్పష్టం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని నూతన కలెక్టరేట్ భవనంలోని ప్రజావాణి హాల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వీకరించారు. దీనిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 39వినతులు అందినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, జాన్ శ్యాంసన్‌లు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన వినతులను పెండింగ్‌లో పెట్టకుండా పరిష్కరించటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని దూర ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజావాణిపై నమ్మకంతో వస్తారని వారు అందజేసిన వినతులను తక్షణమే పరిష్కరించటానికి జిల్లా సంబంధిత అధికారులు స్పందించి పరిష్కరించాలని వారు సూచించారు. కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్‌ఓ లింగ్యానాయక్, జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, జాన్‌శ్యాంసన్, పాల్గొన్న జిల్లా డిఆర్‌ఓ లింగ్యానాయక్, అధికారులు



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# ఉరి వేసుకుని విద్యార్థిని ఆత్మహత్య

**మేడ్చల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
గుర్తు తెలియన కారణంతో ఓ విద్యార్థిని ఉరి వేసుకునిఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలప్రకారం మేడ్చల్ మున్సిపల్ పరిధి కిష్టాపూర్ గ్రామానికి చెందిన సృజన (15) అదే గ్రామంలోగల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో పదో తరగతి చదువుతున్నది. ఇటీవలమూడు రోజులు సెలవులు రావడంతో ఇంటికి వచ్చింది. ఆదివారం రాత్రి 12 గంటల వరకుఅందరితో కలిసి సరదాగ టీవి చూసిన బాలిక అర్థరాత్రి ఇంట్లో ఉరివేసుకుంది. కాగ తెల్లవారుజామున బాలిక తల్లి నిద్రలేచి చూడగా అప్పటికే ఆమె ఉరి వేసుకుని వేళాడుతూకనిపించింది. సంఘటనను చూసి రోదించిన తల్లిదండ్రులు 108 వాహనానికి ఫోన్ చేయగావారు వచ్చి చనిపోయినట్లు దృవీకరించారు.




# మహేశ్వరం నియోజకవర్గంలో... విషజ్వరాలు


ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువతి

## -డెంగ్యూ వ్యాధితో ఆసుపత్రుల పాలవుతున్న ప్రజలు

**మహేశ్వరం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
వరుసగా కురుస్తున్న వర్షాలతో గ్రామీణ ప్రాంతాల్లో అనేక కాలనీలు, చెత్తచెదారం, మురుగునీరుతో నిండిపోవడంతో ఈగలు, దోమలు విస్తరించడంతో గత నెలరోజులుగా విషజ్వరాలతో పిల్లలు, పెద్దలు మంచాన పడుతున్నారు. గత రెండు వారాలుగా మహేశ్వరం నియోజకవరగంలోని కందుకూరు, మహేశ్వరం మండలాల్లోని అనేక గిరిజన తండాలతో పాటు మరుమూల పల్లె ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో కూడా విషజ్వరాలు(డెంగ్యూ)తో కుటుంబాల్లో ఒకొక్కరుగా విషజ్వరాల తాకిడికి గురవుతూ ఆసుపత్రుల పాలవుతున్నారు. స్థానికంగా మహేశ్వరం, కందుకూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉండడం లేదనే విమర్శలు సర్వాత్ర వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా అందుబాటులో ఉండవాల్సిన వైద్యసిబ్బంది నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నారని అధికార పార్టీ నాయకులే బహిరంగంగా విమర్శిస్తున్నారు. మహేశ్వరం మండలంలోని నాగులన్‌తండాలో ఇప్పటి వరకు 10మంది డెంగ్యూ వ్యాధితో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. అంగోత్ నందిని, అంగోత్ పద్మ వీరితో పాటు మరికొందరు చికిత్స పొందుతున్నారు. మహేశ్వరంలో హెల్త్ కమ్యూనిటీ ఆసుపత్రి ఉన్నప్పటికి ఇక్కడ వైద్యులు సరిగ్గా పనిచేయడంలేదని, విధులు నిర్వహించవల్సిన డాక్టర్లు తరచుగా సెలవులో ఉండడం విధులకు రాకపోవడం వచ్చిన సమయానికి ఉండకపోవడంతో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కిందిస్థాయి వైద్యసిబ్బంది ఈ విషజ్వరాలకు గురైన పిల్లలను, పెద్దలను నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఆసుపత్రి నిర్వాహణపై స్థానికంగా డాక్టర్ల పనితీరుపై మండల పరిషత్ అధ్యక్షులు కె.రఘుమారెడ్డి మంత్రి సబితాఇంద్రారెడ్డి ముందే డాక్టర్ల పనితీరుపై మండిపడ్డారు. ఈ డాక్టర్లను కొంతమంది స్థానిక టీఆర్ఎస్ పార్టీ నాయకులే వెనకేసుకరావడంతో ఈ డాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అనేక సార్లు సాయంత్రం, రాత్రి పూట విధులు నిర్వహించాల్సిన డాక్టర్లు ఉండకపోవడంతో ప్రజలు ఆసుపత్రికి వస్తూ అనేక ఇక్కాట్లకు గురవుతున్నారు.

గత నెల రోజులుగా గిరిజన తండాలు, గ్రామాల్లో వందలాది మంది విషజ్వరాలు, డెంగ్యూ వ్యాధికి గురవుతున్న ప్రభుత్వ డాక్టర్లు, కిందిస్థాయి వైద్య సిబ్బంది, స్థానిక గ్రామ సర్పంచ్‌లు ఈ విషజ్వ రాలపై తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా తీవ్ర నష్టపోతున్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలో పనిచేస్తున్న డాక్టర్లను, సిబ్బందిపై చర్యలు తీసుకోకపోతే సామాన్య పేద ప్రజలు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇకానైన పాలకులు స్థానికంగా చోటుచేసుకుంటున్న పరిణమాలను పరిశీలించి న్యాయం చేస్తారేమో వేచి చూడాలి.

# ఎంపిపి పదవికి రాజీనామా చేయాలని టిఆర్ఎస్ ధర్నా

## -టిఆర్ఎస్, బిజెపిల ఆందోళన

## -అడ్డుకున్న పోలీసులు

## -ఘట్‌కేసర్‌లో తీవ్ర ఉద్రిక్తత


ఘట్‌కేసర్ మండల కార్యాలయం గాంధీ విగ్రహం ముందు ధర్నా చేస్తున్న టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు


బిజెపి నాయకులను అడ్డుకున్న పోలీసులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**
టిఆర్ఎస్ నుంచి అవుషాపూర్ ఎంపిటిసిగా ఎన్నికైన ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని టిఆర్ఎస్ పార్టీ ఆందోళనకు దిగింది. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయం ముందు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు నాగులపల్లి రమేశ్, ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డిల ఆధ్వర్యంలో అధికారపార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో ధర్నా నిర్వహించారు. కారు గుర్తుపై ఎన్నికైన సుదర్శన్‌రెడ్డి బిజెపిలో చేరినందున తన పదవికి రాజీనామా చేసి తిరిగి గెలుపొందాలనే డిమాండ్ తో టిఆర్ఎస్ ఆందోళన చేసింది. కాగా ఎంపిపి సుదర్శన్‌రెడ్డితో పాటు బిజెపి నాయకులు ముందుగానే మండల కార్యాలయానికి చేరుకొని టిఆర్ఎస్ ధర్నా చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో అనుమతి ఏలా ఇచ్చారని పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. బిజెపి నాయకులు బయటకు వెళ్లాని పోలీసులు సూచించగా వారు ససేమిరా అంటూ బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో టిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేసుకుంటూ గాంధీ విగ్రహం వద్దకు రావడంతో ఘర్షణ వాతావరణ ఏర్పడింది. ఎంపిపి డౌన్‌డౌన్ అంటూ టిఆర్ఎస్, మల్లారెడ్డి డౌన్ డౌన్ అంటూ బిజెపి నాయకులు పరస్పరం వ్యతిరేక నినాదాలు చేసుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ధర్నా విషయమై మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ అంజనేయులు బిజెపి నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ చంద్రబాబుతో ఎంపిపి, బిజెపి నాయకులు తీవ్ర వాగ్వావాదానికి దిగారు. ఎట్టకేలకు బిజెపి నాయకులను పోలీసులు పక్కకు తప్పించడంతో గాంధీ విగ్రహానికి పూలదండ వేసి టిఆర్ఎస్ ధర్నా చేపట్టింది. ఈసందర్భంగా టిఆర్ఎస్ అధ్యక్షులు రమేశ్, ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి సర్పంచులు మాట్లాడుతూ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి పార్టీ మారినప్పటికి పదవిలో కొనసాగడం సిగ్గుచేటన్నారు. మండల పరిషత్ నుంచి గ్రామాలకు నిధులు కేటాయించకుండా గ్రామాల్లో తిరుగుతూ వ్యక్తిగత ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో ఎంపిపిగా ఎన్నికై ఇప్పుడు మంత్రిని విమర్శించడం సరికాదని తప్పుడు వ్యాఖ్యలు చేస్తే సహించబోమని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు ఒరిగంటి వెంకటేశ్‌గౌడ్, కొంతం వెంకట్‌రెడ్డి, బైరు రమాదేవి, నిరుడి గీతాశ్రీనివాస్, నల్లోళ్ల యాదగిరి, వంగూరి శివశంకర్, కాలేరు సురేశ్, ఎంపిటిసి సభ్యులు కందుల సరళకుమార్, నిరుడి రామారావు, బొడ్డు వినోద నాగార్జున్, మలిపెద్ది వెంకట్ రాంరెడ్డి, ఉపసర్పంచులు, వార్డుసభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దర్గా చెరువు కబ్జాలపై స్పందించిన అధికారులు


జేపీ దర్గా చెరువును పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

**కొత్తూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండల కేంద్రంలోని ఇన్ముల్‌నర్వ గ్రామ పరిధిలో గల హజ్రత్ జహంగీర్ పీర్ దర్గాను అనుకుని ఉన్న చెరువు వ్యవహారంలో ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించారు. సోమవారం ఇరిగేషన్ శాఖ డీఈ ప్రసన్న రాణి, ఏఈ రవీందర్‌రెడ్డి, కొత్తూర్ తహసీల్దార్ రాములు, గ్రామ సర్పంచ్ అంజయ్‌నాయక్, బోర్డు సూపరిండెంట్ సత్తార్ తదితర బృందం చెరువును పరిశీలించారు. చెరువు నిండడంతో వాకవు చేశారు. చెరువు కట్ట పరిస్థితి, తూము అక్రమణ వ్యవహారం పట్ల స్పందించారు. చెరువు నిండితే దర్గాలోకి నీరు రాకుండా లేదా గండిపడే అవకాశాలు ఏమైనా ఉన్నాయా... అనే అంశాలను స్థానిక అధికారులతో పాటు దర్గావాసులను అడిగి తెలుసుకున్నారు. తూము వద్ద ఆక్రమణ జరిగిందనే విషయంపై కూడా ఆరా తీశారు. ఈవిషయాన్ని షాద్‌నగర్ ఆర్డీవో ద్వారా కూడా ప్రస్తావించారు. తూము ఎవరైనా ఆక్రమణకు పాల్పడితే దానికి సంబంధించి నివేదిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. చెరువు నిండడంతో గండి పడకుండా నీటిని తూము ద్వారా వదిలి పెట్టేందుకు అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అయితే తూము ద్వారా నీళ్ల ఎటువైపు మళ్లించాలి అనే అంశంపై నివేదిక తయారు చేస్తామని, దీనికి సంబంధించి మళ్లి చెరువును సందర్శించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

# రాహుల్ జోడో యాత్రలో స్వల్ప మార్పులు

**- షాద్‌నగర్ బైపాస్ మీదుగా కాకుండా పట్టణంలో నుంచి పాదయాత్ర**

**- స్పష్టం చేసిన వీర్లపల్లి శంకర్**

**- షాద్‌నగర్‌లో ఏర్పాట్లకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ నాయకులు**


రేవంత్‌రెడ్డితో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త) :**
కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. షాద్‌నగర్ వద్ద రాహుల్ యాత్ర మొదటగా షాద్‌నగర్ బైపాస్ మీదుగా ఉండగా కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ వీర్లపల్లి శంకర్ అభ్యర్థన మేరకు షాద్‌నగర్ పట్టణంలో నుంచి పాదయాత్ర నిర్వహించనునట్లు వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రేవంత్‌రెడ్డి వెల్లడించినట్లు వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... విస్తృత స్థాయి సమావేశంలో సెప్టెంబర్ 17, మునుగోడు ఉప ఎన్నిక, జోడో యాత్రలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ 17 అంశంతో బీజేపీ రాజకీయ లబ్ధిపొందాలని చూస్తోందని ఆయన దుయ్యబట్టారు. ఆనాడు రాచరిక పాలన నుంచి ప్రజలకు కాంగ్రెస్ స్వేచ్ఛను అందించిదని ఆయన ఈ సందరంగా గుర్తు చేశారు. బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు అడ్డగోలుగా ధనబలాన్ని ఉపయోగిస్తాయని ఆయన మండిపడ్డారు. తెలంగాణ సమాజాన్ని చీల్చేందుకు టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ కుట్రలను తిప్పి కొట్టడానికే కాంగ్రెస్ పార్టీ ఉందని, రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అన్ని అంశాలపై పోరాటాలు చేయడానికి సిద్దంగా ఉందని అన్నారు. రాహుల్ గాంధీ జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం వస్తుందని ఆయన పేర్కొన్నారు. విస్తృత స్థాయి సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో పాటు వేం మధుయాష్కి, జీఎంఆర్, వేం నరేందర్‌రెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్, మల్లురవి, గీతారెడ్డి, షబ్బీర్‌అలీ, చిన్నారెడ్డి, బల్మూర్ వెంకట్, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యలను తీర్చి అభివృద్ధి కోసం కృషి చేయాలి

## -అధికారుల పనితీరుపై ఎంపిపి అసహనం



ఘట్‌కేసర్ మండల పరిషత్ సర్వసభ్యసమావేశంలో పాల్గొన్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**
అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై శ్రద్ధ చూపి పరిష్క రించాలని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. జడ్పీచైర్మన్ శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి విషయంలో ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ వెట్టిచాకిరి చేస్తున్న పారిశుధ్య కార్మికుల వేతనాలను ఆపకుండా విడుదల చేయాలని కోరారు. మండలాభివృద్ధికి సహకరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అభి వృద్ధిపై అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో జరుగు తున్న పనులను పర్యవేక్షించాలని ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజీ, ఆసరా పింఛన్లు, గ్రామీణ క్రీడామైదానాల ఏర్పాటు, ప్రభుత్వ భూములు, పార్కుల ఆక్రమణలపై ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో టిఆర్ఎస్‌పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపిటిసిలు సంతకాలు రిజిస్టర్‌లో చేసి బయటకు వెళ్లి ఎంపిపి రాజీనామా చేయా లని నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. వైఎస్ ఎంపిపి కర్రె జంగమ్మతో పాటు కాంగ్రెస్‌పార్టీ ఎంపిటిసి గట్టగళ్ల రవి, పుల కంటి భాస్కర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎం డి.ఇక్బాల్, సర్పంచులు ఏనుగు కావేరి, బద్దం గోపాల్‌రెడ్డిలు చర్చలో పాల్గొని సమ స్యను సభ దృష్టికి తెచ్చారు. ఘట్‌కేసర్‌లో వంద పడకల ఆసుపత్రి మంజూరు చేసి నందున స్థలం కేటాయించాలని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఎదులాబాద్‌లోని సర్వేనం బర్ 96లోని ప్రభుత్వభూమిని సర్వే చేసి స్మశానవాటికకు ఐదు ఎకరాలు కేటాయిం చాలని ఎంపిటిసి రవి కోరారు. సమస్య లపై పలుసార్లు అధికారులకు తెలియజే సినా పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపిపి అసంతృప్తి వ్యక్తం చేశారు.

చౌదరిగూడలో పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మించాలని, మిషన్‌భగీరథ నీరు కాలనీల్లో సరఫరా కావడం లేదని ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఘణాపూర్ సర్వేనంబర్ 1107 లోని భూమిలో క్రీడామైదాన ంకు స్థలం కేటాయించాలని, ఎస్‌సీ, ఎస్‌టీ గ్రామాల లో డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ గోపాల్‌రెడ్డి కోరారు. ఈసమావేశంలో ఎంపిడిఓ యేళ్ల అరుణ, తహశీల్దార్ ఎన్.విజయలక్ష్మి, ఎంపిఓ నందకిషోర్, నాయబ్ తహశీల్దార్ సిహెచ్.భాస్కర్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ఆయా శాఖల అధికారులు, ఇంజనీరింగ్ విభాగం డిఈ, ఏఇలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కుస్తీ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఈటల


మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కుస్తీపోటీలకు సంబంధించి ఆయన నివాసంలో పోస్టర్‌ను ఆవిష్కరించిన దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**
దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ నెల 17,18, 19 తేదీలలో నేషనల్ రెస్లింగ్ పోటీలు (కుస్తీ పోటీలు) నిర్వహిస్తున్నందున మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సోమవారం శామీర్‌పేట ఓఆర్ఆర్ సమీపంలోని ఆయన నివాసంలో ఆ కుస్తీపోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పోటీలు నగరంలోని ఎల్‌బి స్టేడియంలో జరుగుతున్నట్లు బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.రవీందర్‌గౌడ్ తెలిపారు. భారత్ వ్యాయామశాల స్పోర్ట్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోటీలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ కన్వీనర్ రాముయాదవ్, బిజెవైఎం నగర వైస్ ప్రసిడెంట్ అరవింద్‌కుమార్ పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కాలు పట్టివేత...


పట్టుబడిన నిషేధిత గుట్కా ప్యాకెట్లను చూయిస్తున్న పోలీసులు

**కొడంగల్ రూరల్, సెప్టెంబరు, 12 ప్రభాతవార్త :**
ప్రభుత్వం నిషేధించబడిన రూ. 18,130 విలువ గల నిషేధిత గుట్కా ప్యాకెట్లు పట్టుబడినట్లు ఎస్సై ఎ.రవి తెలిపారు. మండల పరిధిలోని రావుల్‌పల్లి చెక్‌పోస్టు దగ్గర సోమవారం వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా గుర్మిట్‌కాల్ నుంచి అంగడిరైచూర్‌కు ఆటోలో తరలిస్తున్న నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు.

## యువజన కాంగ్రెస్ శ్రేణుల ముందస్తు అరెస్టు

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** వీఆర్ఏలకు మద్దతుగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న యువజన కాంగ్రెస్ శ్రేణులను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కొన్ని రోజులుగా వీఆర్ఏలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడమే కాకుండా, వారికి మద్దతుగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న యువజన కాంగ్రెస్‌శ్రేణులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

**హవేళిఘనపూర్ మండలంలో కాంగ్రెస్ నాయకులు...**

**మెదక్, సెప్టెంబర్12 ప్రభాతవార్త:** హవేళిఘనపూర్ మండలంలో సోమవారం కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ వీఆర్ఏలు సమస్యలు పరిష్కరించాలంటూ సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వీఆర్ఏలకు మద్దతు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమని చెప్పారు. అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అరెస్టు అయిన వారిలో భూపతి యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు రమేష్ తదితరులు ఉన్నారు.

**టేక్మాల్‌లో...**

**టేక్మాల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** విఆర్ఎల న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే తీర్చాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్, మండల కో అప్షన్ సభ్యులు మజర్ డిమాండ్ చేశారు. సోమవారం టేక్మాల్ లో సమస్యల పరిష్కారం కోరుతూ విఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. మద్దతు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు టేక్మాల్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్ఎల సమస్యలను పరిష్కరించకపోతే గత ప్రభుత్వాలకు పట్టినగతే ఈ ప్రభుత్వానికి పట్టడం ఖాయమన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో భవిష్యత్తులో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిశోర్, మాజీ సర్పంచ్ పాపయ్య, విద్యాసాగర్, శివమల్లయ్య, అనిల్, వీరేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి దూప్‌సింగ్ తండా బ్రిడ్జి ధ్వంసం

మెదక్, సెప్టెంబర్12 ప్రభాతవార్త: హవేళిఘనపూర్ మండలంలో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షానికి దూప్‌సింగ్ తండా బ్రిడ్జి ధ్వంసం అయింది. ఈ సందర్భంగా వాడి గ్రామ సర్పంచి యామిరెడ్డి మాట్లాడుతూ తండా వాసులకు బయటకు రావాలంటే పూర్తిగా బ్రిడ్జి ధ్వంసం అయింద తెలిపారు. మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి బ్రిడ్జి చుట్టు ప్రక్కల కోతకు గురై మట్టి కొట్టుకుపోవడం వలన బ్రిడ్జి కుంగిపోయి విరిగిపోయిందని, తండా వాసులకు రాకపోకలు జరగకుండా ఉండడం తండావాసులకు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు బ్రిడ్జికి త్వరగా మరమ్మత్తులు చేసి తండావాసులకు రాకపోకలు పునరుద్ధరించాలని ఆయన అధికారులను కోరారు.

## అక్రమ అరెస్టులు ఆపాలి.. సమస్యలు పరిష్కరించాలి

**-యుఎస్‌పిసి నేతలు**

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్12 ప్రభాతవార్త:** ఈనెల 13న యుఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీకి వెళ్లకుండా నాయకులను బైండోవర్ల పేరుతో ముందస్తుగా అరెస్టు చేయడం ప్రభుత్వం తమ వైఫల్యాలను దాచిపెట్టి ప్రయత్నంలో భాగమేనని యూఎస్‌పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు సంగయ్య, శ్రీనివాస్‌రావు, వెంకట్‌రామ్‌రెడ్డి, పద్మారావు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ రెండు రోజుల ముందే వనపర్తి, నారాయణపేట, సిద్ధిపేట, నల్గొండ జిల్లాల్లో నాయకుల అరెస్టులు ప్రశ్నిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులపై ప్రభుత్వ అణిచివేతకు నిదర్శనమని, విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కా రం ద్వారా ప్రజలకు నాణ్యమైన విద్యనందించే ఒక విశాల ప్రయోజనం కోసం ఉద్యమిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులపై ప్రభుత్వ అణిచివేత వైఖరిని యూఎస్‌పీసీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రెండు టర్ముల కాలంలో విద్యపై ప్రభుత్వం వహిస్తున్న నిర్ల క్ష్యాన్ని సమీక్షించుకుని ఉపాధ్యాయుల పదోన్నతులు, నియామకాలు చేపట్టి ప్రొఫెసర్ల, విద్యా పర్యవేక్షకాధికారుల పోస్టులనుండి ఎస్జీటీ పోస్టుల వరకు నింపి, విద్యా ప్రమాణాలలో రాష్ట్రాన్ని ఒక గౌరవప్రదమైన స్థాయికి పెంచాలని, జీవో 317 ద్వారా ఉత్పన్నమైన అన్ని సమస్యలు సాగతీత లేకుండా పరిష్కరించాలన్నారు. పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయలు కల్పించి, సేవా సిబ్బంది నియామకాలు చేయాలని, పాఠశాలల గ్రాంట్లు విడుదల చేయాలని, జీతాలు సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు.

**పండుగలను మరింత ఆనందంగా జరుపుకొండి**

నాగారం సెప్టెంబర్12,ప్రభాతవార్త : అత్యంతం విశ్వసనీయ వినియోగదా రు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్,తిరుగులేని ఆఫర్లతో పండుగలను మరింత ఆనందదాయకంగా మార్చడానికి విస్తృతంగా ప్రజాదరణ పొందిన బిగ్ టీవీ ఫెస్టివల్‌తో తిరిగి వచ్చింది.ఉత్సాహం పండుగ ఆనందన్ని జోడిస్తూ సామ్‌సంగ్ బిగ్ టీవి ఫెస్టివల్ వినియోగదారులకు బిగ్ స్క్రీన్ నియో క్యూలెడ్ 8కె,క్యూలెడ్ ది ఫ్రేమ్ మరియు క్రిస్టల్ 4 కె యుహెచ్‌డి టెలివిజన్‌లు మరియు ఫ్రీస్టైల్ ప్రొజెక్టర్‌పై సామ్‌సంగ్ ప్రీమియం ఖచ్చితమైన బహుమతులను అందిస్తుంది.ఈ పరిమిత వ్యవధి ఆఫర్ అక్టోబర్ 31వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించింది

## విఆర్‌ఏల ముందస్తు అరెస్టు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** తోటి వీఆర్ఏ చనిపోతే కనీసం అంత్యక్రియలకు వెళ్లనివ్వరా అంటూ సంఘం మండల అధ్యక్షుడు గడ్డం మైపాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కామారెడ్డి జిల్లాకు చెందిన వీఆర్ఏ రవి పే స్కేల్ జీవో అమలు కాదనే మనస్థాపంతో ఆదివారం ఆత్మహత్య చేసుకోగా, మండల వీఆర్ఏలు రవి అంత్యక్రియలకు వెళ్తారెమో అని సోమవారం వీఆర్ఏలను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. నేడు రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు అసెంబ్లీని ముట్టడిస్తామని వారు తెలిపారు. ఆనంద్, నాగులు, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

**రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రాయితీ**

శామీర్ పేట సెప్టెంబర్12,ప్రభాతవార్త : పండుగ సీజన్‌లో కొత్త విక్రేతలకు వారి ఇ-కామర్స్ లావాదేవీలు ప్రారంభించేందుకు అమెజాన్.ఇన్ ఆగస్టు 28 నుంచి అక్టోబర్ 26 వరకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించింది.మరియు రిజిస్ట్రర్ అయిన తేది నుండి 90రోజుల లోపే అన్ని విభాగాల్లో విక్రయ శుల్కంలో 50శాతం మేర రాయితీ ఇవ్వనుంది.ఈ శుల్కం విక్రేతలు అందరికీ వారి ఉత్పత్తులను అమెజాన్ ఇన్‌లో వి క్రయించే సమయంలో చెల్లించవలసిన శుల్కాల్లో ఒకటి మరియు కొనుగోలు చేసే వారు చెల్లించే ధరలో కొంత శాతం ఆధారంగా చేసుకుని లెక్క వేస్తారు.అమెజాన్ ఇండియా ఈ పండుగ సీజన్‌కు లక్షలాది మంది విక్రేతలకు ఈ సంభవనీయ అనుకూలతలను అందుకుంటారని నిరీక్షిస్తోంది.

## మత్తడి దూకి రహదారిపైనే నీళ్లు

**గజ్వేల్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):** మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ఊరచెరువు మత్తడి దూకడంతో నీళ్ళన్నీ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రహదారిపైకి రావడంతో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ చెరువు కట్ట కింద ఉన్న వ్యవసాయ స్థలంలో కొందరు ప్రైవేట్ వెంచర్లు వేయడంతో పాటు మున్సిపల్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా లోతట్టు ప్రాంతాల్లో ఇళ్ళను నిర్మించారని, చెరువు కాలువలు సైతం కబ్జాచేసి ప్లాట్లు చేశారని, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ప్రజ్ఞాపూర్ చెరువుకు గతంలో ఐదు కాలువలు ఉండగా ప్రస్తుతం ఒక్క కాలువ సైతం లేకపోవడంతో చెరువు నిండిన తర్వాత రోడ్డుపైకి నీరు చేరుతుందని అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని చెరువు కింద కాలువలు ఉండేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, పద్మశాలి సంఘం కార్యదర్శి గుండు లక్ష్మణ్, మైనార్టీ ఉపాధ్యక్షుడు క్యాసారం బాబా, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు శివుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటుకు శ్రీనివాస్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ములుగు, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):** ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేయుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.బుచ్చిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హిందీ, భౌతికశాస్త్రం సబ్జెక్టులకు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు పిజి అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 15వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలో మూడు సెట్ల దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

# గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**మండల సర్వ సభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం**




విద్యుత్ శాఖ ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీపీ

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** మండల సర్వ సభ్య సమావేశాలకు గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సర్వ సభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు. సోమవారం ఎంపీపీ జంగం శ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు శాఖల అధికారుల పనితీరుపై సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వైద్యాధికారి వినయ్ మండల సమావేశాలతో పాటు విధులకూ డుమ్మా కొట్టడంపై సభ్యులు మండిపడ్డారు. ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఈ విషయమై జిల్లా వైద్యాధికారితో ఫోన్‌లో మాట్లాడి మండల వైద్యాధికారిని తొలగించి వెంటనే వేరొకరిని నియమించాలని సూచించారు.అదేవిధంగా విద్యుత్ శాఖ ఏఈ శంకర్ ప్రజాప్రతినిధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుంట్ల రాములు సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు పనితీరును మార్చుకోవాలని సూచించారు.అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు విధిగా మండల సర్వ సభ్య సమావేశాలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రియాజుద్దీన్, మండలపరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మీ రమేష్, రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, నీటి పారుదల శాఖ డీఈ రోహిణి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



పొంగిపొర్లుతున్న డిండి ప్రాజెక్టు

## భారీ వర్షాలకు పొంగుతున్న వాగులు, వంకలు

**వెల్దుర్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని దేవతల చెరువులోకి భారీగా వరద నీరు చేరడంతో చెరువు అలుగు పోస్తుంది. అలాగే మాసాయిపేట మండలంలోని కొప్పులపల్లి వద్ద గల హల్దీ ప్రాజెక్టులోకి భారీగా నీరు చేరడంతో అలుగు పారుతుంది. అలాగే హల్దీవాగులో నిర్మించిన చెక్ డ్యాంలు సైతం నిండి పొంగి పొర్లుతున్నాయి.

## అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి



కరపత్రం విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

**కోహెడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** మద్దూరు మండలం వీరాబైరన్‌పల్లిలో ఈనెల 15న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో సంస్మరణ సభ కరపత్రాలను అవిష్కరించి మాట్లాడారు. నాడు భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వన ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారని తెలిపారు. 1947 అగస్టు 15న దేశానికి స్వాతంత్రం సిద్దిస్తే తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం పాలనలో ఉందని నైజాం పాలను వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రాంతంలో గెరిల్లా పోరాటం సాగిందన్నారు. బైరాన్‌పల్లి కేంద్రంగా నిజాం రజాకారులను తిప్పికొట్టారని దీనిని మనసులో పెట్టుకున్న నిజాం ఈ పోరాటాన్ని అణిచివేయాలని పన్నాగం పన్ని బైరాన్‌పల్లి గ్రామంలో 1948 అగస్టు 27న 96 మందిని ఊచ కోత కోశారని తెలిపారు. బైరాన్‌పల్లిలో నిర్వహించే సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు హాజరవుతారని తెలిపారు. సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చొప్పరి రవికుమార్, రమేష్, శ్రీనివాస్, సంపత్, స్వామి, వీరన్న,లింగం, సతీష్ పాల్గొన్నారు.

## శ్రీసంతోషిమాత దేవాలయం హుండీ లెక్కింపు

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం 142 రోజుల హుండీ అదాయాన్ని సోమవారం కార్యనిర్వహణ అధికారి పి.విశ్వనాథ శర్మ, దేవాలయ చైర్మన్ మాంకాల నవీన్‌కుమార్, ధర్మకర్త మండలి సభ్యులు గాదగోని సత్యంగౌడ్, కొమురవెల్లి కళ్యాణి, ఎక్స్ అఫిసియా సభ్యులు శాకం మధుసూదన్ శర్మ,అలయ పూజారి పి.రామకృష్ణ అధ్వర్యంలో దేవాలయంలోని 6 హుండీల లెక్కింపు చేపట్టారు. 142 రోజులకు గానూ దేవాలయ అదాయం రూ.3,61,756 వచ్చినట్లు వారు తెలిపారు. అలాగే 46 యుఎస్ఎ డాలర్లు రాగ వాటిని మార్చి చెక్కు రూపములో అలయ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే భక్తుల హుండీలో సమర్పించిన వెండి, బంగారు వస్తువులను మిశ్రమాలను తిరిగి హుండీలోనే పెట్టినట్లు తెలిపారు. లెక్కింపులో శ్రీ సంతోషిమాత సేవా సమితి సభ్యులు, మాతృ మండలి సభ్యులు, వాసు కృష్ణమాచారి, పాండే, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీసంతోషిమాత దేవాలయ హుండీ లెక్కిస్తున్న సిబ్బంది



ప్రజా సంగ్రామ యాత్రకు బయిలుదేరిన బిజెపి నాయకులు

## ప్రజా సంగ్రామ యాత్రకు తరిలిన బిజెపి నాయకులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ చేపట్టిన నాలుగవ విడత ప్రజా సంగ్రామ యాత్రకు నర్సాపూర్ బిజెపి నాయకులు తరిలి వెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విదానాలను ప్రజలకు వివరిస్తు వారి సమస్యలను తెలుకునేందుకు బండి సంజయ్‌కుమార్ చేపట్టిన మూడు విడతల ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతంగా జరిగా యని తెలిపారు. ఈమేరకు ప్రస్తుతం నాలుగవ విడత ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంబిస్తున్నందున ఈ యాత్రకు నర్సాపూర్ నుండి బయిలు దేరుతున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేష్‌గౌడ్,శివ్వంపేట బిజెపి మండల అధ్యక్షులు నల్ల రవిగౌడ్,నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, ఓబిసి మోర్చాజిల్లా కార్యదర్శి హరిగౌడ్, మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన ార్యదర్శి రహీమ్‌కాన్, శివ్వంపేట మండల ప్రధాన కార్యదర్శి అశోక్, నర్సాపూర్ మండల ఉపాధ్యక్షులు రాజు, బిజిలీపూర్ భూత్ అధ్యక్షులు మాస్ యాదగిరి, నవాపేట భూత్ ప్రధాన కార్యదర్శి నరాల నాగరాజు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాసంగ్రామ యాత్రలో పాల్గొన్న కోహెడ మండలం నేతలు



పాదయాత్రలో పాల్గొన్న బిజెపి నాయకులు

**కోహెడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** బిజెపి మండల అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం, సర్పంచ్ మ్యాకాల చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి ద్యాగటి సురేందర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిల్లి నర్సయ్యగౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షులు కంది సత్యనారాయణరెడ్డి తదితరులు సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుత్బుల్లాపూర్ నుంచి ప్రారంభించిన నాల్గో విడత ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొన్నారు. పాదయాత్రలో నూతన కరీంగనర్ పార్లమెంట్ బిజెపి నియోజకవర్గ కన్వీనర్‌గా ఎన్నికైనా బోయినిపల్లి ప్రవీణ్‌రావును బిజెపి మండలశాఖ పక్షన శాలువాతో సత్కరించారు. అలాగే సిద్దిపేట, కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, గంగాడి కిష్టారెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు జన న్నపురెడ్డి సురేందర్‌రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డిలను మండల పార్టీ అధ్యక్షులు వెంటటేశం సన్మానించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**మరొకరికి గాయాలు**

**దుబ్బాక, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**

రెండు ద్వీచక్ర వాహనాలు ఎదురు ఎదురుగా వస్తు ఒక దానికి ఒక్కటి ఢీకొని ఒకరు మృతి మరొక్కరికి తీవ్రగాయాలనై సంఘటన దుబ్బాక పట్టణ పరిధిలో చెల్లాపూర్ వార్డులో సోమవారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చెల్లాపూర్ వార్డుకు చెందిన సంగోజు బాలయ్య(75) వడ్రంగి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. బాలయ్య ఎక్సెల్‌పై దుబ్బాక నుండి స్వగ్రామానికి వెలుతుండగా అదే క్రమంలో కంకణాల రమేష్ చెల్లాపూర్ నుండి దుబ్బాకకు బైక్‌పై వెలుతున్న క్రమంలో రెండు వాహనాలు ఎదురుఎదురుగా ఒక దానికి ఒక్కటి ఢీ కొట్టుకోవాడంతో సంగోజి బాలయ్యను చికిత్స నిమ్మితం 100 పడకల ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రిలో మృతి చెందాడు. కంకణాల రమేష్‌కి తీవ్ర గాయాలు కావడంతో 108లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రమేష్ అప్పటికే మద్య తాగినట్లు పోలీసులు గుర్తించారు. మృతిని భార్య వరలక్ష్మి ఫిర్యాదు మేరకు రెండు వాహనాలు ఢీ కొట్టడంతో నా భర్త బాలయ్య మృతి చెందాడాని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని తెలిపారు.

# బిల్లులు చెల్లిస్తారా... రాజీనామాలు చేయమంటారా ?

**మండల సభలో సర్పంచుల ఆందోళన**




మాట్లాడుతున్న ఎంపిపి అధ్యక్షురాలు చందనరెడ్డి

**మెదక్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**

గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను చెల్లిస్తారా తమ పదవులకు రాజీనామాలు చేయమంటారా అని సర్పంచులు ప్రశ్నించారు. సోమవారం ఎంపిపి అధ్యక్షురాలు చందన ప్రశాంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పాపన్నపేట మండల సర్వసభ్య సమావేశంలో బిల్లుల గోల నెలకొంది. వడ్డీలకు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని, బిల్లులు అందక అవస్థలకు గురికావాల్సి వస్తోందని సర్పంచులు మనోవేదన చెందగా స్పందించిన ఎంపిపి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బిల్లులు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్యతో ప్రజలు పరేషాన్ అవుతున్నారని ఎల్లాపూర్, దక్యాతండా, అన్నారం గ్రామాల సర్పంచులు సభ దృష్టికి తేగా నీటి సరఫరాలో కొన్ని సమస్యలు తలెత్తడం మూలంగా సమస్య ఉత్పన్నం అవుతోందని, సమస్య నివారణకు చర్యలు తీసుకుంటామని అధికారి సురేష్ చెప్పారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా విద్యుత్ సరఫరాలో సమస్యలు వస్తున్నాయని ముద్దపూర్, డాక్యతండా సర్పంచులు దానయ్య, హీరాలాల్ అనగా స్పందించిన విద్యుత్ అధికారి శేఖర్ నిధులేమితో, సిబ్బంది కొరత వల్ల పలు సమస్యలను పరిష్కరించ లేకపోతున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో క్రీడామైదానం ఏర్పాటు చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ సర్పంచులకు సూచించగా స్థలాలు చూపాలని సర్పంచులు పేర్కొన్నారు. సమావేశంలో ఎంపిపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఏడుపాలయ పాలక మండలి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు గౌస్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మత్తడి దూకుతున్న పెద్ద చెరువు

## జోరు వానలు... మత్తడి దూకుతున్న చెరువులు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి మండలం వ్యాప్తంగా ఉన్న వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. గ్రామాల్లోని చెరువులు జలకళను సంతరించుకుంటున్నాయి. మండల వ్యాప్తంగా చెరువులు మత్తడి దూకుతున్నాయి. చిన్నశంకరంపేట-అంబాజీపేట శివారులో గల పెద్ద చెరువు నిండి మత్తడి దూకుతున్నది. అలాగే గజగట్లపల్లి,మడూర్, శాలీపేట, రుద్రారం, చందంపేట తదితర గ్రామాలలోని చెరువులు నిండుకుండలా మారాయి.

## నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కొల్చారం, సెప్టెంబర్12 ప్రభాతవార్త: మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని హనుమమ్మ గార్డెన్స్‌లో నేడు మంగళవారం మధ్యాహ్నం 1.00 గంటలకు ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం జరుపబడుతుందని మండల విద్యాధికారి నీలకంఠం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## గజగట్లపల్లిలో పోషకాహార వారోత్సవాలు



పోషకాహార వారోత్సవాల్లో అవగాహన కల్పిస్తున్న సర్పంచి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు మంచి పోషక ఆహారం తీసుకోవాలని గజగట్లపల్లి సర్పంచి అవుసుల మీనా అన్నారు. సోమవారం మండల పరిధి గజగట్లపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. సర్పంచి మాట్లాడుతూ శారీరక మానసీక ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో ముఖ్యం అని అన్నారు. పౌష్టికాహరం తినడం వల్ల పుట్టబోయే క్షేమంగా ఉంటారని, ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు తీసుకున్నట్లయితే పోషక పదార్థాలు సమృద్ధిగా అందుతాయని అన్నారు. ఏ ఆహర పదార్థాలు తిసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి యాదగిరి, అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, వసంత, నాయకులు రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ అధ్యక్షుడు స్వామికి పితృ వియోగం

**కొల్చారం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంకు చెందిన బీజేపీ బూత్ అధ్యక్షులు దొంకెన స్వామి తండ్రి దొంకెన శాఖయ్య సోమవారం స్వర్గస్థులయ్యారు. శాఖయ్య గ్రామంలో చేసిన సేవలు మరువలేనివని గ్రామస్థులు కన్నీరుమున్నీరయ్యారు.

## 22న జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం

**మెదక్ అర్బన్, సెప్టెంబర్12 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ అధ్యక్షతన ఈ నెల 22న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం జరుగుతుందని జెడ్పీ ముఖ్య కార్య నిర్వహణాధికారి వెంకట శైలేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాత్రినిధులు మాజరవుతారని, కాబట్టి అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## వినాయక లడ్డుల వేలంపాట..

**కొల్చారం, సెప్టెంబర్12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని యువ గణేష్ మండలి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన లడ్డు వేలంపాటలో ఎల్లాపురం లక్ష్మీనారాయణ రూ. 18వేలకు మొదటి లడ్డును తీసుకున్నారు. రెండవ లడ్డును పిట్ల నాగరాజు రూ. 12 వేల రూపాయలకు తీసుకున్నారు. చౌరిగారి కిషన్ మరో లడ్డు రూ. 9 వేల తీసుకున్నారు. వివిధ లడ్డులను వేలంపాట వేయగా మొత్తం 75 వేల రూపాయలు వచ్చినట్లు అధ్యక్షులు కొంపల్లి దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. శివాలయంలో ప్రతిష్టించిన వినాయకుని లడ్డులను వేలం వేయగా కొల్చారం గ్రామానికి చెందిన సాతెల్లి సాయికుమార్ (ఎస్ఐ) రూ.12,500 లకు మొదటి లడ్డును కైవసం చేసుకున్నారు. రెండవ లడ్డును అమెరికాలో ఉంటున్న ముత్యం ప్రవీణ్ ఆన్‌లైన్‌లో వేలంపాట పాడి రూ.10.000 కైవసం చేసుకున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు పిట్ల పాపయ్య, రాజన్‌గారి రాజు, రవి, వనమాల అనిల్ కుమార్, హరి, శేఖర్, శ్రీను, సంగమేశ్వర్, భాస్కర్, రాజేందర్‌గౌడ్, భూమేష్, నాగేందర్, ప్రభాకర్, రాజిరెడ్డి, దశరథ్, పాండురంగాచారి, కావేష. తమ్ములి సంతు తదితరులు పాల్గొన్నారు.

**అలుగు పారుతున్న చెరువుకుంట..ఇబ్బందుల్లో ఎస్సీ కాలనీవాసులు**

**కొల్చారం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చెరువు కుంట నిండి అలుగు పారడం వల్ల ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా సోమవారం విశ్రాంత ఉద్యోగి సంజీవులు మాట్లాడుతూ ఎస్సీ కాలనీ వాసులు నిత్యావసరాలకు ఊరిలోకి వెళ్లాలన్నా, పాఠశాలకు పిల్లలు వెళ్లాలంటే, ఒకటే రోడ్డు సౌకర్యం ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయం పట్ల అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రం అందజేయడం జరిగిందని, సర్పంచి మూడు నెలల్లో బ్రిడ్జి నిర్మిస్తామని వాగ్దానం చేశారని, ఇకనైనా దయతలచి బ్రిడ్జిని నిర్మించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ విషయం పట్టించుకోనట్లయితే కలెక్టరేట్‌కు ఎదుట ధర్నా చేస్తామని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎస్సీ కాలనీ వాసులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాగరి సంజీవులు, పోతగాళ్ల భాగయ్య, వల్లె పోచయ్య, ఎర్రోళ్ల పోచయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసేనా యూత్ గణేశ్ లడ్డు వేలం రూ. 22,200

**నర్సాపూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని శ్రీరామ్‌నగర్ కాలనీలో ధర్మసేనా యూత్ అద్వర్యంలో ప్రతిష్టించిన గణేశ్ 11 వరోజున నిమజ్జనంకు తరిలివెళ్ళారు. అనంతరం ఈ గణేశ్ లడ్డు మహప్రసాదాన్ని వేలం వేయగా నర్సాపూర్ పట్టణానికి చెందిన ఆకుల రవిందర్ సేట్ 22వేల 2 వందలకు పాట పాడి ఈ గణేశ్ లడ్డు మహప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు.కాగా ఈ గణేశ్ నిమజ్జనోత్సవ కార్యక్రమం భక్తి శ్రద్దలతో, నియమ నిష్టలతో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో పద్మ జ్ఞానేశ్వర్‌గుప్త, అశోక్‌గుప్త ,ఆకుల రవిందర్ గుప్తతో పాటు ధర్మ సేనా యూత్ నాయకులు ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**గజ్వేల్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):** నైజాం విముక్త స్వాతంత్ర్య అమృత మహోత్సవాల ఉత్సవ సమితి గజ్వేల్ మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నరేష్‌బాబు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా డాక్టర్ మీల శ్రీధర్, ప్రధానకార్యదర్శిగా ఆకుల హరికృష్ణ, ఉపాధ్యక్షునిగా వంగాల రంగాచారి, కోశాధికారిగా నాయిని సందీప్, సభ్యులుగా కాశమైన సందీప్, నర్సింహ్మాచారి, చేతిరెడ్డి విజయేందర్‌రెడ్డి, మంతూరి నాగరాజుగౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్‌బాబుకు నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న డాక్టర్ శ్రీధర్

## వైభవంగా గంగమ్మ ఒడికి చేరిన గౌరీపుత్రుడు



వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

**కొత్తూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్‌లో మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర్, ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవైంగా శోభయాత్ర నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్రలో పాల్గొన్నారు. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ప్రారంభమైన వినాయక నిమజ్జనం అర్ధరాత్రి వరకు కొనసాగింది. యువకులు, యువతులు, మహిళలు, పిల్లలు, పెద్దలు ఊరేగింపు వేడుకల్లో పాల్గొన్నారు. డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేశారు. లడ్డు వేలం పాటలో పాశం గణేష్ రూ.70వేలకు లడ్డును కైవసం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కమ్మరి జయమ్మజనార్ధన్‌చారి, శంకరయ్యగౌడ్, ప్రెసిడెంట్ గాలిగూడెం సుధాకర్, ఎండీ మిస్కిన్, నరసింహ్మారెడ్డి, శివ, నాని, హేమంత్, శరన్, గౌతమ్, సందీప్, అజయ్, శశి, గ్రామస్థులు ఉన్నారు.

## బ్రహ్మయ్య కాలనీ ఉత్సవ కమిటీ సభ్యులకు సన్మానం

**-సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు : మధుగౌడ్**



**నాగారం సెప్టెంబర్12,ప్రభాతవార్త :**
వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేందుకు సహకరించిన ప్రజలకు బ్రహ్మయ్య కాలనీ ప్రదాన కార్యదర్శి గుండు మధుగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ.వార్డు బ్రహ్మయ్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. నవరాత్రులలో భాగంగా స్వామివారి సన్నిధిలో అన్నదానం, భక్తి గీతాలు, ఆర్కెస్ట్రా తదితర కార్యక్రమాలలో శ్రమపడి సమర్పించుకొని సహకరించిన వారికి మరియు స్థానిక కౌన్సిలర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాసపడిన ఉత్సవ కమిటీ సభ్యులకు పూల మాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు తిరుపతి నాయక్, ఉపాధ్యక్షుడు రాజుతవాని, కోశాధికారి రమణ, ఆనందరాజు, బాలరాజు, ఎస్ఆర్ లోధా, రమేష్, సలహాదారులు సంతోష్, నేతం జైపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీశైలం, పాపా నాయక్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల దీక్షకు ఏబిఎస్ సమితి మద్దతు

**-12 ఫీట్ల ఫ్లెక్సిలతో తహాశీల్దార్‌కు వినతి**



**మొయినాబాద్ 12,సెప్టెంబర్ ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండలంలోని తహాశీల్దార్ కార్యాలయం వద్ద గత 50 రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక దీక్షకు మద్దతుగా తెలంగాణ అసైన్డ్ భూమి సమితి మద్దతు తెలిపారు, సోమవారం వీఆర్ఏలతో కలిసి అసైన్డ్ భూమి రాష్ట్ర సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్ మద్దతు తెలిపారు, 12 పీట్ల ఫ్లెక్సిని ఏర్పాటుచేసి దని పై వీఆర్ఏల డిమాండ్‌లు, తెలంగాణ అసైన్డ్ భూమి సమితి యొక్క డిమాండ్‌లను ప్రచురించి వినతి పత్రాన్ని అందజేసారు, ఈ సదర్బంగా ఉప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ వీఆర్ఏల న్యాయమైన డిమాండ్‌ను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు, వీఆర్ఏలకు తెలంగాణ అసైన్డ్ భూమి సమితి మద్దతుగా ఉంటుందని అవసరమైతే వారితో ఏకమై ప్రభుత్వం పై యుద్దం చేయడానికైనా మేమే సిద్దమని ఎచ్చరించారు, ప్రభుత్వం వెంటనే వీర్ఏల డిమాండ్లతో పాటు అసైన్డ్ భూమి సమితి డిమాండ్లను కూడ నెరవేర్చాలని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ అసైన్డ్ భూమి సమితి మండల అద్యక్షుడు మాలరాజు, మానుక ప్రవీణ్, కోళ్ల శివకుమార్, వీఆర్ఏలు యాదయ్య, అర్జున్, తదితరులు పాల్గోన్నారు.

## వైఎస్సార్‌టిపితోనే బడుగుబలహీన వర్గాలకు న్యాయం

**- వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎండి.ఇబ్రహీం**

**షాద్‌నగర్, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే రాజన్న రాజ్యం రావాల్సిందేనని, అందుకు వైఎస్సార్ తనయ వైఎస్ షర్మిలమ్మతోనే సాధ్యమవుతుందని షాద్‌నగర్ వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో వైఎస్సార్ టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం ఆధ్వర్యంలో వైఎస్సార్‌టీపీ పార్టీ నాయకులు ఘనంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.డి.ఇబ్రహీం మాట్లాడుతూ... పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మన నీళ్లు మనకు, మన ఉద్యోగాలు మనకే అన్న కేసీఆర్ పూర్తిగా వాటిని మర్చిపోయారని, ఉద్యోగాలు లేక ఎంతో మంది విద్యార్థులు వీధిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రజలు పడుతున్న అవస్థలు చూసే షర్మిలమ్మ పార్టీ పెట్టారని, రాష్ట్రంలో మళ్లీ రాజన్న రాజ్యం రాబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. షర్మిలమ్మ చేపట్టిన పాదయాత్రలో ప్రజల తమ సమస్యలను షర్మిలమ్మకు వివరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి గడపకు వైస్సార్ పార్టీ సిద్ధాంతాలను తెలియజేస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రజలకు వివరిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ పార్టీ ఫరూఖ్‌నగర్ మండల కన్వీనర్ గోపి నాయక్, ఎం.డి.జహంగీర్, నందిగామ మండల కన్వీనర్ ఈదులపల్లి నర్సింహా, మహీందర్, ఫరూఖ్‌నగర్ నర్సింహా, భిక్షపతి, భాను, బాలకృష్ణమ్మ, జంగమ్మ, లక్ష్మమ్మ, సిద్దాపురం జంగమ్మ, ప్రేమలత, కాకునూరి భాస్కర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఇబ్రహీం, తదితరులు

# ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోండి

**-బస్ స్టాండ్‌లో ప్రయాణికుల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తాం**
**-వికారాబాద్ డిపో మేజేజర్ మహేష్ కుమార్ సూచన**

**చేవెళ్ళ,సెప్టెంబరు 12, ప్రభాతవార్త**
అర్టిసి సేవలను విస్తరించేందుకు ప్రజల వద్దకు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ డిపో మేజేజర్ మహేష్ కుమార్ సూచించారు. సోమవారం చేవెళ్ల ఆర్టీసీ బస్ స్టాండ్‌లో ఆర్టీసీ కళాబృందం ప్రదర్శన చేశారు. ఆర్టీసీలోని వివిధ రాయితీ పథకాలను, ప్రయాణం వల్ల కలిగే ప్రయోజనాలను కళాబృందం ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ డిపో మేజేజర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రయాణం సురక్షింతంగా ఉంటుందని, ప్రయాణంలో భద్రత వంటి విషయాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. ప్రయాణాలకు సంబందించిన సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించుతామన్నారు. బస్ పాస్‌లను ఏలాంటి అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్టిసిలో ప్రయాణించడం వలన పలు లాభాలున్నాయన్నారు. ప్రతి ఒక్కరు అర్టిసిలో ప్రయాణం చేయాలని, అర్టిసిని కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పెళ్లిలకు, శుభాకార్యాలకు బస్‌లు కావాలంటే సంబందిత నంబర్ 7382839702ను సంప్రదించాలని కోరారు. కళబృందం సంపత్, ఛాయదేవి, వేణుగోపాల్, వెంకటేష్, రవి, సురేందర్‌లు ఆర్టిసిపై కళా బృందం నాట్య ప్రదర్శన చేశారు. చేవెళ్ల గ్రామ అర్టిసి అధికారిగా పద్మను నియమించామని, ఎమైన సమస్యలు ఉంటే పిర్యాదు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు కరీం, పెంటయ్య, నాయక్, నాసర్, హాజిమియా, ఎంజి రెడ్డి పాల్గోన్నారు.



చేవెళ్ల అర్టిసి బస్‌స్టాండ్‌లో కళా బృంధం ప్రదర్శన చేస్తున్న దృశ్యం

# గ్రామానికి రూ.కోటి నిధులు, దళితబంధు ఇస్తే రాజీనామా



గాంధీ విగ్రహం ముందు బైఠాయించిన బిజెపి నాయకులు ( చాంబర్‌లో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి)

**-ప్రజాప్రతినిధులను కొంటున్న మంత్రి మల్లారెడ్డి: ఎంపిపి**
**-తన రాజీనామా డిమాండ్ చేసే హక్కు టిఆర్ఎస్‌కు లేదు**
**-అధికారపార్టీకి వత్తాసుపలుకుతున్న పోలీసులు**

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**
మంత్రి మల్లారెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆందోళన చేపట్టింది. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం ముందు సోమవారం బిజెపి మండల శాఖ అధ్యక్షులు చలువాధి ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు ఇక్కడ బైఠాయించి మంత్రి మల్లారెడ్డికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అంతకుముందు టిఆర్ఎస్ నాయకులకు ధర్నా చేయడానికి అనుమతి ఇవ్వడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ చంద్రబాబుతో బిజెపి అధ్యక్షులు ప్రవీణ్‌రావు, సర్పంచ్ ఏనుగు కావేరి, ఎంపిటిసి శోభారాణి, ప్రధానకార్యదర్శి కొటగిరి ప్రభంజన్‌గౌడ్, నాయకులు బసవరాజు, ప్రవీణ్‌రెడ్డిలు వాగ్వివాదానికి దిగారు. అధికార టిఆర్ఎస్‌కు పోలీసులు అనుకూలంగా వ్యవహరిస్తూ తమను బయటకు పంపించి వేస్తున్నారని వాపోయారు. మల్లారెడ్డి డౌన్‌డౌన్ అంటూ భారత్ మాతాకి జై, జైశ్రీరాం అంటూ నినాదాలు చేశారు. ఉపసర్పంచ్ మాయ నరేశ్, వార్డుసభ్యులు బేలె సురేశ్, కె.మల్లేశ్, పద్మసాయిలు, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, నాయకులు రాచకట్ల శ్రీశైలం, సాల్వేరు రఘు, ఏనుగు మచ్చేందర్‌రెడ్డి, సధాశివరెడ్డి, పిట్టల రాజు, రాము, కిరణ్‌లు పాల్గొన్నారు.

**..రాజీనామా చేయాలనే హక్కు టిఆర్ఎస్‌కు లేదు: ఎంపిపి..**
ఘట్‌కేసర మండలంలోని 11 గ్రామాలకు ఒక్కో గ్రామానికి కోటి రుపాయల చొప్పున అభివృద్ధికి నిధులు కేటాయించాలని లేదా 11 గ్రామాలలో అర్హులైన దళితులందరికి దళితబంధు పథకం కింద పది లక్షలు మంజూరు చేస్తే తన పదవికి రాజీనామా చేస్తానని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. మండల సభ ముగిసిన అనంతరం ఆయన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతూ తాను కాంగ్రెస్, బిజెపి, ఒక టిఆర్ఎస్ ఎంపిటిసి సభ్యుల మద్దతుతో ఎంపిపిగా ఎన్నికయ్యానని టిఆర్ఎస్ నాయకులు తనను రాజీనామా చేయాలనే హక్కు లేదన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఇతర పార్టీల ప్రజాప్రతినిధులను మంత్రి మల్లారెడ్డి సంతలో పశువులను కొనుగోలు చేసినట్లుగా డబ్బులు వెదజల్లుతూ కొంటున్నారని పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని మంత్రి రాజీనామాతోనే ఇక్కడ నిధులు వస్తాయని పేర్కొన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చి టిఆర్ఎస్‌లో చేరిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ముందు తమ పదవులకు రాజీనామా చేయాలని ఎంపిపి డిమాండ్ చేశారు.

# మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపికపై చర్చలు

**-ముత్యాలు యాదవ్‌కే అవకాశం..?**

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుని ఎంపికపై సమావేశం నిర్వహించారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని మండల పరిషత్ దుకాణ సముదాయంలో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు హజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశానికి హజరైన నాయకుల్లో ఆసక్తి కల్గిన నేతకు మున్సిపల్ అధ్యక్ష పదవి అప్పగించాలని నిర్ణయించారు. అధ్యక్ష పదవి రేసులో రేసులో ఉన్న మాజీవార్డు సభ్యులు మామిండ్ల ముత్యాలుయాదవ్‌ను నియమించాలని ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. అధ్యక్షుని ఎంపికలో డిసిసి జాప్యం చేస్తుండటంతో కొందరు కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి అధికారం టిఆర్ఎస్‌లో చేరుతుండటంతో అప్రమత్తమైన పట్టణ నాయకులు ఎట్టకేలకు అధ్యక్ష ఎంపికపై అత్యవసరంగా చర్చించారు. అందరి అందుబాటులో ఉండి పార్టీ బాధ్యతలు నిర్వహించేందుకు ముత్యాలుయాదవ్ ముందుకు రావడంతో ఆయనకే మున్సిపల్ బాధ్యతలు అప్పగించాలని అధిష్టానంకు ప్రతిపాదించాలని తీర్మాణించినట్లు సమాచారం. సమావేశానికి హాజరు కాని నాయకులకు పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వకూడదని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈసమావేశంలో మైసమ్మగుట్ట ఆలయ చైర్మన్ మామిండ్ల చిత్తారియాదవ్, పట్టణ అధ్యక్షులు వుల్లి అంజనేయులు, మాజీ వార్డుసభ్యులు కొంతం రాంరెడ్డి, అబ్రహం రాజు, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ బొక్క సంజీవరెడ్డి, నాయకులు జెల్ల నాగేశ్, బొక్క సత్తిరెడ్డి, ఎం.ఎ.రహమాన్, ఫారూఖ్, జియపల్లి బద్రి, సురేశ్‌గౌడ్, ఎం.కార్తీక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సుల పాసుల క్యాంపు ఏర్పాటు



ఉచిత బస్సు పాసుల క్యాంపు నిర్వహిస్తున్న అధికారులు

**మహేశ్వరం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
వికలాంగుల హక్కుల జాతీయ వేధిక ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఆశాన్నగారి భుజంగరెడ్డి, జెర్కోని రాజు ఉచిత బస్సు పాసుల క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యాంపు మహేశ్వరం మండలం అమీర్‌పేట్ గ్రామంలో బస్సు పాస్ క్యాంపు డప్పు రాజు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ.... వికలాంగులకు మరుమూల గ్రామంలో వికలాంగులకు ఉచిత బస్సుపాస్ క్యాంపు గ్రామ గ్రామాన ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షులు శ్రీనాథ్, కార్యదర్శి దప్పు నర్సింహ్మా తదితరులు ఉన్నారు.

## రాయిలాపూర్‌లో వినాయక లడ్డు రూ 1.24 లక్ష కైవసం చేసుకున్న గోపాల్‌రెడ్డి



లడ్డును కైవసం చేసుకున్న గోపాల్‌రెడ్డి

**మేడ్చల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
రాయిలాపూర్‌లో వినాయక లడ్డును సర్పంచ్ భర్త, మాజి ఉప సర్పంచ్, వార్డు సభ్యుడు గోపాల్‌రెడ్డి వేలం పాటలో అధిక ధర చెల్లించి కైవసం చేసుకున్నాడు. గ్రామంలోత్రిశూల్ యువజన సంఘం ఏర్పాటు చేసిన వినాయక లడ్డును వేలం పాట వేయగాగోపాల్‌రెడ్డి రూ 1,24,001లకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యుడుశ్రీనివాస్‌రెడ్డి, మహేందర్, కో ఆప్షన్ సభ్యుడు రాజిరెడ్డి, మాజి ఉప సర్పంచ్ పెంటారెడ్డి, యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వినాయక ఉత్సవ కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యుల దృశ్యం

**శంషాబాద్ సెప్టెంబర్12,ప్రభాతవార్త :**
మున్సిపల్ పరిధిలోని మధురానగర్ స్ట్రీట్ నెంబర్ 15 నూతన వినాయక ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ముత్యాల వీరేశం, ఉపాధ్యక్షుడిగా ఈదుల నరసింహ గౌడ్, కార్యదర్శిగా శేఖర్ యాదవ్, సంయుక్త కార్యకర్శగా గుంటి రవి, పర్యవేక్షక కార్యదర్శిగా ధనరాజ్, అశోక్ కుమార్ గౌడ్, కంది ప్రభాకర్, కోశాధికారిగా నాగేశ్వరావు, సహకోశాధికారిగా బసంత్ రాజు, కార్యవర్గ సభ్యులుగా బుచ్చిరెడ్డి, శ్రీరాములు యాదవ్, దండు గణేష్, భాస్కర్ రెడ్డి, కృష్ణప్రకాష్, బల్వంత్ రెడ్డి, వేణుగోపాల్, మల్లేష్, రాధాకృష్ణ, సురేష్, దామోదర్‌రెడ్డి, రాయుడులను ఎనుకున్నారు.

## విద్యావలంటీర్లకు వేతనాల చెల్లింపు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యావాలీంటర్లకు జనచైతన్యసేవాసమితి ఆధ్వర్యంలో వేతనాలను చెల్లించారు. పాఠశాలలో 6,7,8 తరగతులకు హింది, తెలుగు టీచర్లు లేక విద్యాభోదనకు ఇబ్బందులు వస్తుండటంతో జేసీఎస్ఎస్ వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరియాదవ్ సూచన మేరకు ఇద్దరు విద్యావాలీంటర్లను నియమించుకున్నారు. ఈమేరకు ఇద్దరు టీచర్లకు నెలకు రూ.7,000ల చొప్పున ఇద్దరికి రూ.14,000లు సోమవారం చెల్లించారు. ప్రతినెలా వేతనాలు అందిస్తామని మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ హామీ ఇవ్వడంతో జనచైతన్యసేవాసమితి ప్రధానకార్యదర్శి సార శ్రీనివాస్‌గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శివరాత్రి సురేశ్‌లు ప్రధానోపాధ్యాయురాలు అనిత సమక్షంలో విద్యావాలీంటర్లకు వేతనాలు అందజేశారు.



విద్యావాలీంటర్లకు వేతనాలు అందజేస్తున్న శ్రీనివాస్, సురేశ్

## లేఔట్ల తప్పులపై హెచ్ఎండిఏ కమిషనర్ ఫిర్యాదు

**-రెవెన్యూ అధికారుల తప్పుడు స్కెచ్‌లపై చర్యలు**

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**
తప్పుడు రెవెన్యూ స్కెచ్‌లతో లేఔట్ తయారు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కొండాపూర్‌కు చెందిన మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎస్.కె. శౌకత్‌మియా సోమవారం హెచ్ఎండిఏ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర మున్సిపల్ బొక్కొనిగూడలో సర్వేనంబరు 361 ని వేరువేరు చోట్ల చూపించి తప్పుడు రెవెన్యూ స్కెచ్ చూపించి లేఔట్ చేశారని తెలిపారు. సర్వేనంబర్ 361లోని 0-2 గుంటలకు 2016లో ఒకదగ్గర, 1-06 గుంటల భూమిని మరొక దగ్గర ఘట్‌కేసర్ రెవెన్యూ అధికారులు తప్పుడు స్కెచ్ వేయించి ఇవ్వడంతో అధికారులు లేఔట్‌కు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. దీనిపై గతంలో హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఏలాంటి చర్యలు తీసుకోలేదని, తనకు సబంధించిన 360లో ఉండగా లేఔట్‌లో కలిపి ఆక్రమించారని దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని శౌకత్‌మియా కోరారు. తప్పుడు స్కెచ్‌లు వేసి రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని లేఔట్ రద్దు చేయాలని కోరారు.

## పోచారంలో లక్షా 60 వేలు ధర పలికిన వినాయకుడి లడ్డు



పోచారంలో వినాయకుడి నిమజ్జనం సందర్భగా నిర్వహించిన వేలం పాటలో లక్షా 60 వేలకు దక్కించుకున్న లడ్డూతో నరేశ్‌కుమార్

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**
పోచారం గ్రామంలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం పాటలో ఒక లక్షా 60 వేల రూపాయల ధర పలికింది. వినాయకుడి నిమజ్జనం సందర్భంగా లడ్డూను వేలం పాటలో ఆదే గ్రామానికి పసుపులేటి నరేశ్ కుమార్ ఒక లక్షా 60 వేల రూపాయలకు దక్కించుకున్నట్లు తెలిపారు. వేలం పాటలో దక్కించుకున్న లడ్డూను యూత్ సభ్యులు నరేశ్‌కుమార్‌కు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు హనుమాన్ యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు తెలిపారు.

## విఆర్ఏల సమస్యలను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తాం

**-ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి**



ఎమ్మెల్సీని కలిసిన మండల విఆర్ఏలు

**పెద్దేముల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
విఆర్ఏల సమస్యల పరిష్కారానికి సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్తామని ఎంఎల్సి పట్నం మహేందర్‌రెడ్డి హమి ఇచ్చారు. సోమవారం ఎంఎల్సి మహేందర్‌రెడ్డి నివాసంలో పెద్దేముల్ మండల విఆర్ఏలు ఆయనను కలిసి తమ సమస్యలను విన్నవించారు. తమ సమస్యలను సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించే విధంగా చూడాలని ఎంఎల్సికి విన్నవించగా ఆయన పై విధంగా స్పందించారు. ఎంఎల్సిని కలిసి సమస్యలు విన్నవించిన వారిలో మండల విఆర్ఏల సంఘం అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యాక్షుడు వెంకటయ్య, కార్యదర్శి శ్రీనివాస్, విఆర్ఏలు సమీర్, బాలయ్య, అంజిలయ్య, రాములు, నరేష్, తదితరులు ఉన్నారు.

## వసతి గృహాల మౌలికవసతుల కల్పనలో ప్రభుత్వ విఫలం

**-కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పలి మల్కయ్య**



మాట్లాడుతున్న ఉప్పలి మల్కయ్య

**పెద్దేముల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
బిసి, ఎస్‌సి, ఎస్‌టి ప్రభుత్వ వసతి గృహల సమస్యల పరిష్కారం చేయడంలో టిఆర్ఎస్ సర్కార్ ఘోరంగా విఫలమైందని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యాక్షులు ఉప్పలి మల్కయ్య ఆరోపించారు. సోమవారం కెవిపిఎస్ అధ్వర్యంలో మండలంలోని మారెపల్లి కెజిబివి హస్టల్‌ను సందర్శించి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ గదులలో ట్యూబ్‌లైట్లు, ప్యాన్లు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని అన్నారు. బాలికలు చన్నీటి స్నానం చేయడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. పాఠ్యపుస్తకాలు, హెల్త్ కిట్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థీనీలకు ప్రతి నెల రావల్సిన పాకెట్ మని రూ.500 వెంటనే ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ. 500 నుంచి 1000 వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల ఉపాధ్యాక్షులు కోళ్ళ గోపాల్, ప్రధానకార్యదర్శి బి.రాజు, దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఊట్‌పల్లి వినాయకుడి లడ్డూ ఐదు లక్షలకు కైవసం చేసుకున్న గోటూరి శంకర్ గౌడ్



లడ్డూలను కైవసం చేసుకున్న శంకర్ గౌడ్, అశోక్ గౌడ్

**శంషాబాద్ సెప్టెంబర్12,ప్రభాతవార్త :**
శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఊట్‌పల్లి హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం పాటలో ఐదు లక్షల 51వేల రూపాయలకు గోటూరి శంకర్ గౌడ్ కైవసం చేసుకున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హనుమాన్ దేవాలయం వద్ద చేసిన గణేష్ విగ్రహం వద్ద నవరాత్రి పూజల అనంతరం ఆదివారం సాయంత్రం లడ్డూను వేలం వేశారు. తీవ్ర పోటీ మధ్యన పోటాపోటీగా సాగిన వేలంపాటలో గోటూరి శంకర్ గౌడ్ 51000 లడ్డును సొంతం చేసుకోగా చిన్న లడ్డును కొమ్మూరి అశోక్ గౌడ్ ఒక్క లక్ష 2000 రూపాయలకు దక్కించుకున్నారు. ఊట్‌పల్లి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. లడ్డు వేలం పాట అనంతరం వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు కొమ్మూరి మనోహర్‌గౌడ్, విజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు చేయడం అమానుషం...

**- షాద్‌నగర్ టీఎస్‌యూటీఎఫ్ నాయకులు**

**షాద్‌నగర్, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త) :** విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై యూఎస్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ఉపాధ్యాయ నాయకులను అక్రమ అరెస్టు చేయడం అమానుషమని షాద్‌నగర్ టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విద్యారంగంలో బదిలీలు, పదోన్నతులు, 317 స్పౌజ్ బాధితుల సమస్యలు, పాఠశాలల్లో నెలకొన్న పారిశుద్ధ్య కార్మికులను, విద్యావాలంటీర్లను నియమించాలని చేపడుతున్న ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్విఘ్నం చేయడానికే ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయిస్తుందని వారు ఆరోపించారు. ఎవరెన్ని అరెస్టులు చేసిన కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తామని వారు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్న ఉపాధ్యాయ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం దురదృష్టకరమని, అప్రజాస్వామికమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టులను కండించిన వారిలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటప్ప, జిల్లా కార్యదర్శులు కె.వెంకటయ్య, జి.శివారెడ్డి, ఎన్.నర్సింములు, మండల నాయకులు బి.కృష్ణయ్య, బి.సత్యం,, బి.ప్రేమ్‌సాగర్, హన్మంత్, కె.రవికుమార్, జె.జ్యోతి, పి.శేఖర్‌గౌడ్, వి.కృష్ణ తదితరులు ఉన్నారు.



సోమవారం ఈర్లపల్లి గ్రామంలోని వినాయక ఉత్సహ కమిటి ఏర్పాటు చేసిన పూజలో పాల్గొన్న చేవెళ్ల ఎస్ఐ ప్రదీప్‌ను శాలువాతో సన్మానించిన చేవెళ్ల మండల టిఆర్ఎస్ యువ నాయకులు కొల్లగళ్ల భాస్కర్, ప్రశాంత్, అశోక్, పరమేష్, మున్నూరు మాణిక్యం, చంద్రమోహన్, రామ్‌చందర్ తదితరులు (చేవెళ్ల - ప్రభాతవార్త)

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : సర్పంచ్ భాగ్యలక్ష్మి



సిఎం రీలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

**పెద్దేముల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని సర్పంచ్ భాగ్యలక్ష్మి, యంపిటిసి సురేఖ అన్నారు. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పెద్దేముల్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన తట్టెపల్లి పద్మమ్మకు రూ.35 వేలు, సాయిని జగదాంబకు రూ.25 వేలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి కుటుంబాలకు అందజేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసిఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. నిరుపేద కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో బాసటగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొట్టిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సాయిని నాగిరెడ్డి, యం.శ్రీనివాస్, బి.నాగరాజు, ఏ.చంద్రశేఖర్, బి.బస్వరాజ్, పి.రాంరెడ్డి, గోవర్ధన్, యండి రఫీ,బి.అంజప్ప,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్లకుంట చెరువులో వినాయక నిమజ్జనం



నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్న యువకులు.

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్12,ప్రభావార్త :** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా వినాయకునికి 13 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సోమవారం నాడు మెట్లకుంట గ్రామంలో వినాయకుని నిమర్జన కార్యక్రమం నిర్వహించారు.మెట్లకుంటకు చెందిన వాగుల హన్మంతు 11వేలు,కావాలి అనంతయ్య 12వేలు,వాగుల చంద్రయ్య 3వేలు,సత్తయ్య 3వేలకు లడ్డులను వేలంపాటలో సొంతం చేసుకున్నారు.లడ్డ వేలంపాటలో గ్రామప్రజలు పాల్గొన్న అనంతరం గ్రామంలోని విధులగుండా ఊరేగింపుగా బయలుదేరి గ్రామ సమీపంలో ఉన్న చెరువులో యువకులు ఆటపాటలతో వినాయకుడిని నిమర్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు జయకృష్ణ,సర్పంచ్ నారాయణ, కృష్ణయ్య, యువకులు, గ్రామప్రజలు పాల్గోన్నారు.

## ఆకుమచ్చ తెగులుకు విప్రోనిల్ పిచికారి చేయాలి

-శాస్త్రవేత్తలు డా. ప్రవీణ్, యమునారెడ్డి



వంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

**పెద్దేముల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** పత్తి పంటలో ఆకుమచ్చ తెగులుకు విప్రోనిల్ 2 ఎంఎల్, లేదా ఫ్లోనిక్ అమైడ్ 3 గ్రాములు పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు డా.ప్రవీన్, యమునారెడ్డి సూచించారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటి ఏరువాక కేంద్రం తాండూరు వారి అధ్వర్యంలో సోమవారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లి, మంబాపూర్ గ్రామాలలో పత్తి, కంది పంటలను పరిశీలించారు. అధిక వర్షాల మూలంగా పత్తి, కంది పంటలకు అధిక నష్టం వాటిల్లిందని గుర్తించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆకుమచ్చ తెగులుకు 1 గ్రాము కార్బండిజమ్ పొడిని లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని అన్నారు. కంది పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు ఆకు చుట్టు పురుగు ఉన్నట్లుగా గుర్తించి, వాటి నివారణకు కంది కొనలు తెంపవలసిందిగా సూచించారు. పురుగు ఉద్రుతి ఎక్కువగా ఉన్నప్పుడు క్లోరోఫైరిపాస్ 2 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.మోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ నర్సి రెడ్డి, ఏఈఓలు బాలకోటేశ్వర్‌రావు, స్వాతి, రైతులు బాలయ్య, ముకుంద్‌రెడ్డి, నర్సిములు,గౌస్, హుసేన్, యాసని ఎల్లప్ప, ఎంగూరు ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజుగౌడ్‌కు సన్మానం



గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

**తాండూరు టౌన్ సెప్టెంబర్12,ప్రభాతవార్త :** తాండూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనంగా వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రాజు గౌడ్‌ను టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.చైర్మన్ రాజు గౌడ్‌ను సన్మానించిన వారిలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి,శ్రీశైల రెడ్డి,బషీరాబాద్ మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు రాము నాయక్,బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజా రత్నం,తాండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఇందర్ చెడ్డ్ నర్సి రెడ్డి, సాయిపూర్,నర్సి ంలు,ఎంపిటిసిలు సర్పంచ్‌లు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త) :** మండల పరిషత్ కార్యాలయంలో సోమవారరం పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ మహేష్‌బాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులతో జాతీయ అవార్డుల కుసంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఉత్తమ గ్రామపంచాయతీల ఎంపిక కోసం పూర్తి సమాచారాన్ని కార్యదర్శుల నుంచి సేకరించారు. ఏ గ్రామాల్లో ఏ అంశాలకు సంబంధించిన పురోభివృద్ధి ఎలా ఉందో ఆయా అంశాలనను అనుగుణంగా భవిష్యత్తులో ఎంపిక చేసే ఉత్తమ గ్రామ పంచాయతీలకు చోటు దక్కనున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంపీఓ విజయ్‌కుమార్‌పాల్, పంపచాయతీ కార్యదర్శుల, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ మహేష్‌బాబు.

## అభివృద్ధి పనులు చేపట్టేందుకు పోచారం మున్సిపల్ పాలకవర్గం ఆమోదం



పోచారం సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.



మున్సిపల్ సమావేశానికి హాజరైన సభ్యులు.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** మూడు కోట్ల 12 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు మున్సిపల్ సర్వసభ్య సమావేశం ఆమోదం తెలిపినట్లు చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో సోమవారం చైర్మన్ కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సర్వసభ్య సమావేశంలో దాదాపు 20 అంశాలపై చర్చ జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు జవాబిచ్చినట్లు పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ అభివృద్ధి కొరకు రెండు కోట్ల 70 లక్షల మున్సిపల్ సాధారణ నిధులు, 30 లక్షలు 15 వ ఆర్థిక సంఘం నిధులు, మరో 12 లక్షలతో గ్రీన్ బడ్జెట్ నిధుల వినియోగానికి సమావేశం ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ పోచారం మున్సిపల్ ఆనతికాలంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అందుకుగాను మున్సిపల్ కౌన్సిలర్లు అందిస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. చైర్మన్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ. సురేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు జి. మహేశ్ కురుమ, నర్రీ ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయి రెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, నల్లవెల్లి లక్ష్మి, మోటుపల్లి పోచమ్మ, అబ్బవతి సరిత, సామల శ్రీలత రెడ్డి, బద్దం మమత రాణి,ఎ. శైలజ, బి. హేమ, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. అక్రం అలీ, బి. శకుంతల పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే సిఎం కెసిఆర్ ప్రభుత్వ ధ్యేయం

-తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తేనే సోసైటి అభివృద్ధి

-ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి



చెక్కులను అందజేస్తున్న ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి

**పెద్దేముల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే సిఎం కేసిఆర్ ప్రభుత్వ ధ్యేయమని ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘంలో సొసైటి డైరెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోసైటిలో ఖాతాలను నిలిపివేసిన ఆరు మంది సభ్యులకు రుణమాఫీ చెక్కులను మేనేజర్ మురళిగౌడ్‌తో కలిసి ఆయన అందజేసారు. ఈ సందర్బంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే సోసైటి మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. రూ.50వేల లోపు ఉన్న 232 మంది రైతులకు రూ.87 లక్షల 64 వేలు రుణమాఫీ రావడం జరిగిందని, అట్టి డబ్బులను సంబందింత రైతుల ఖాతాలో జమచేయడం జరిగిందని అన్నారు. ఇంకా 90 మంది రైతులకు రుణమాఫీ రావల్సి ఉందని అన్నారు. ఓగులాపూర్ అంజప్ప, మారెపల్లి ఆశప్ప, మంబాపూర్ అంజప్ప. కందనెల్లి కొండా పెంటయ్య, పెద్దేముల్ శివానందంలకు రుణమాఫీ చెక్కులను అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సోసైటి డైరెక్టర్లు బస్వరాజ్, గోపాల్, దస్థప్ప, వెంకటయ్య, పద్మమ్మ, గేమ్యా, సిబ్బంది ఫయాజ్, ప్రవీన్, పెంటయ్య, పాల్గొన్నారు.

## అవార్డు రేసులో ప్రతి గ్రామ పంచాయతీ ఉండాలి



మాట్లాడుతున్న ఎంపిపి టి.బాలేశ్వర్ గుప్తా

-అధికారుల గైర్హాజరు,అరకొర సమాచారంపై ఎంపిపి బాలేశ్వర్ గుప్తా అసంతృప్తి

**యాలాల సెప్టెంబరు 12,ప్రభాతవార్త :** జాతీయ స్థాయిలో పంచాయతీ అవార్డు పొందేందుకు ప్రతి గ్రామ పంచాయతీ రేసులో ఉండాలని యాలాల మండలపరిషత్ అధ్యక్షులు టి.బాలేశ్వర్‌గుప్తా పేర్కొన్నారు.సోమవారం ఎంపిపి అధ్యక్షతన పంచాయతీ అవార్డుల కార్యక్రమం లో భాగంగా అధికారులకు,ప్రజాప్రతినిధులకు అవగహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగ ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి,ప్రభుత్వ కార్యక్రమాల అమలు,ఆరోగ్యం,శుభ్రత,మరుగుదొడ్ల నిర్వాహణ,పథకాల అమలు తదితర విషయాల్లో ముందుండాలని ఆయన సూచించారు.గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరించాలనిఆయన సూచించారు.అధికారుల పని తీరుపై ఎంపిపి అసంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమానికి మూడు రోజుల ముందు నుంచి అధికారులకు సమాచారం ఇచ్చినా చాలా శాఖల అధికారులు గైర్హా.రు అవ్వడం,హాజరైన కొంతమంది కూడా అరకొర సమాచారంతో రావడంపై ఎంపిపి అసహనం వ్యక్తం చేశారు.ప్రజాప్రతినిధులుపంచాయతీ అవార్డుల రేసులో ముందుండాలని పునరుద్ఘాటించారు.డిఎల్‌పిఓ శంకర్‌నాయక్ మాట్లాడుతూ సర్పంచులు అక్టోబరు 31లోగా అన్‌లైన్లో ఎంట్రీలుపంపించాలన్నారు.పేదరిక నిర్మూలన,ఆరోగ్యం,తాగునీటి లభ్యత,స్వచ్ఛ హరిత,సుస్థిర మౌళిక సదుపాయాలు,సామాజిక భద్రత,సుపరిపాలన,మహిళా స్నేహ పూర్వక పంచాయతీల కేటగిరిలు నమోదు చేసి పోటీల్లో పాల్గొనాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ,ఆర్ఐ నారాయణ రెడ్డి,ఎంపిఒ వీరప్ప,సర్పంచులు,ఎంపిటిసిలు,వివిధ శాకల అధికారులు పాల్గొన్నారు.

## ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా సెప్టెంబర్17ను ఘనంగా నిర్వహిస్తాం

- రాష్ట్ర బిజెపి విమోచన కమిటీ చైర్మన్ శ్రీవర్ధన్‌రెడ్డి.
- సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్స్‌లో విమోచన వేడుకలు...



ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న శ్రీవర్ధన్‌రెడ్డి, తదితరులు

**షాద్‌నగర్, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త) :** ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 75 సంవత్సరాల స్వాతంత్ర్యం ఫలాల నేపథ్యంలో సెప్టెంబర్ 17ను బీజేపీ పార్టీ ఘనంగా నిర్వహిస్తుందని, రాష్ట్ర బీజేపీ విమోచన కమిటీ చైర్మన్ శ్రీవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్స్‌లో ఈ నెల 17న నిర్వహించే ఆజాదీకా అమృతమహోత్సవ్ వేడుకలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఆజాదీకా అమృత మహోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని కార్యాచరణ ఖరారు చేసిందని ఆయన స్పష్టం చేశారు. దీనికి సంబందించి కేంద్ర హోం మంత్రి అధికారిక హోదాలో ఈ వేడుకల్లో పాల్గొంటారని, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డిడ ఈ కార్యక్రమాన్ని పర్యావేక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్‌గా డాక్టర్ లక్ష్మన్ హాయంలో తనను ఎంపిక చేశారని, నేటి వరకు అనేక కార్యక్రమాలను కొనసాగించామని ఆయన తెలిపారు. గత పాలకులు విమోచన దినోత్సవం ప్రాముఖ్యత తెలియకుండా మరుగున పడేశారని ఆయన ఆరోపించారు. విమోచన దినోత్సవం నిర్వహించాలని చూస్తే బీజేపీ నాయకులపై లాఠీలతో దాడులు చేయించారని ఆయన పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎనిమిదేళ్ల పాలనలో విమోచన దినోత్సవం జరపకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆయన అన్నారు. బీజేపీ నేతలపై కేసులు పెట్టారు తప్పా హైదరాబాద్ విఊక్తి ఉత్సవాలను ఏ ప్రభుత్వం నిర్వహించలేదని దుయ్యబట్టారు. ప్రజా కార్యక్రమంగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. సెప్టెంబర్17న నిర్వహించే కార్యక్రమాల్లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన శకటాలను ప్రదర్శిస్తామని, ఎగ్జిబిషన్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమాల పర్యావేక్షణకు తనకకు ఈ బాధ్యతలు అప్పగించిన కేం, మంత్రి కిషన్‌రెడ్డికి, పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, విమోచన కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## విజయనగరం వలసకార్మికుడు దుర్మరణం

-ప్రాణం ఖరీదు రూ.26 లక్షల 50వేలు

-యాజమాన్యం నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగిన నేతలు



ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సర్కిల్ ఇన్స్‌పెక్టర్ తదితరులు

**నందిగామ సెప్టెంబర్12,ప్రభాతవార్త :** బ్రతుకుదేరువు కోసం విజయనగరం జిల్లా నుండి నందిగామకు వలస వచ్చిన ఓ కార్మికుడు దుర్మరణం పాలైన హృదయ విదారకమైన సంఘటన నందిగామ మండల కేంద్రం శివారులో సోమవారం వెలుగు చూసింది.ఈ సంఘటనపై బాధితుని కుటుంబీకుల,పోలీసుల,తోటి కార్మికుల కథనం ప్రకారం సంఘటన వివరాలిల్లా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర,విజయనగరం జిల్లాలోని పార్వతీపురం గ్రామానికి చెందిన అవినాష్ (23) నందిగామ శివారులో ఉన్న క్రేడో లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో రసాయనిక కేమికల్ ల్యాబ్‌లో టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.యథావిధిగా విధుల్లోకి వెళ్లిన ఆయన సోమవారం తెల్లవారు జామున పని చేసే ప్రదేశంలో స్పృహ కోల్పోయి పడి ఉన్నట్లు తోటి కార్మికులు చెబుతున్నారు.తెలవారుజామున 5గంటలకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్యకు సమాచారం అందించి షాద్‌నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.కేమికల్ ల్యాబ్‌లో విషపూరిత రసాయనం లికైన వాయువును పీల్చి స్పృహకోల్పోయి చనిపోయి ఉంటాడని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.తెల్లవారు జామున సుమారు 3గంటల ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదంలో 5గంటల దాక అవినాష్ పరిశ్రమలోనే అనాథలా పడి ఉన్నట్లు యాజమాన్యం నిర్లక్ష్యంతోనే అవినాష్ ప్రాణాలు గాల్లో కలిసినట్లు నాయకులు,ప్రజాసంఘాల నేతలు కంపెనీ యాజమాన్యంపై నిప్పులు చెరిగారు.కార్మికుడు మృతి సమాచారం తెలిసిన జడ్పివైస్ చైర్మన్ ఈటు గణేష్ ,సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిలు తక్షణమే పరిశ్రమకు వెళ్లి జరిగిన ఘటనపై ఆరా తీశారు.మృతుని కుటుంబానికి న్యాయం అందించే దిశగా పరిశ్రమ హెచ్.ఆర్ మేనేజర్లు గంగాధర్ ,మేణుగోపాల్‌లతో చర్చలు జరిపి రూ.26లక్షల 50వేలు చెల్లించే విధంగా అంగీకారం కుదుర్చుకున్నారు.కనీస కార్మిక చట్టాలు అమలు చెయలేని కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పలు కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు.ఈ సంఘటనపై మృతుని అన్న రాజేష్ ఖాన్నా,పిర్యాదు మేరకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## నూతన తహసీల్దార్‌ను కలుసుకున్న వైస్ చైర్మన్



నూతన తహశీల్దార్‌ను కలుసుకున్న వైస్ చైర్మన్ తోట గిరియాదవ్

**ఆమనగల్లు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల నూతన తహశీల్దార్ జ్యోతిని సోమవారం మార్కెట్ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్ మార్యద పూర్వకంగా కలుసుకున్నారు. తహశీల్దార్ పాండునాయక్ స్థానంలో తహశీల్దార్ జ్యోతి బదిలీపై ఆమనగల్లుకు వచ్చారు. ఈమేరకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తహశీల్దార్ జ్యోతిని మర్యాద పూర్వకంగా కలుసుకుని బోకె అందజేసి మండల ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో రూపం వెంకటరెడ్డి, వస్పుల సాయిలు, నరేందర్‌నాయక్, జయరాంనాయక్, కమటం వెంకటయ్య, విఠాయిపల్లి రమేశ్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆమనగల్లు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి దానయ్య అకాల మరణం చెందాడు. గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు నాలపట్ల నరేందర్‌రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కాగా దానయ్య మృతికి సంతాపం వ్యక్తం చేసిన నరేందర్‌రెడ్డి వ్యక్తిగతంగా మృతుని కుటుంబ సభ్యులకు రూ. 5100 నగదు ఆర్థిక సహాయం చేశారు. దానయ్య మృతి కుటుంబానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాలపట్ల కొండల్‌రెడ్డి, అండెకర్ రాజశేఖర్, అఫ్రోజ్, మల్లేశ్ తదితర నాయకులు ఉన్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన శివాజీనగర్ గణపతి



శివాజీనగర్‌లో కోలాటాలు వేస్తున్న మహిళలు...

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త) :** జిల్లెడు చౌదరిగూడెం మండల కేంద్రంలో శివాజీ నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన భారీ గణపతి నిమర్జనం శివాజీ యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ వీరన్నపేట్ నీలకంఠ స్వామి దేవాలయం యొక్క మహిళ కళాకారుల బృందం వారి కళ ప్రదర్శన ఆకాట్టుకుంది.. స్థానిక మహిళలతో భజనలు కోలాటాలు వేస్తూ శోభాయాత్ర కొనసాగింది. మహా ప్రసాదం వేలంపాటలో రూ.27,500కి స్థానిక వైద్యులు డా॥ సద్దేబాబు దక్కించుకున్నారు.. ఈ శోభాయాత్రలో చౌదరిగూడెం మండల కేంద్రంలోని వ్యాపారులు వివిధ పార్టీల నాయకులు వివిధ గ్రామాల ప్రజలు శివాజీ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు అవార్డుకు ఎంపిక కావడం హర్షణీయం

**కొడంగల్ రూరల్, సెప్టెంబర్, 12 (ప్రభాతవార్త)ః** మండల పరిధిలోని పాత కొడంగల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్య నేషనల్ ఇన్నోవేటివ్ శిక్ష రత్న అవార్డుకు ఎంపిక కావడం హర్షణీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతికుమార్ అన్నారు. దీంతో సోమవారం పాఠశాలలో అవార్డు గ్రహిత సంధ్యను ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్, ఎస్ఎంసీ చైర్మన్ పిట్ల ఆంజనేయులు తదితరులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఆన్‌లైన్ విధానంలో దేశం మొత్తంలో నిర్వహించిన అవార్డుల ఎంపికలో 145 మందిని ఎంపిక చేయగా తెలంగాణ నుంచి ముగ్గురు ఎంపికైనట్లు తెలిపారు. అందులో పాత కొడంగల్ ఉపాధ్యాయురాలు సంధ్య అవార్డుకు ఎంపికైనట్లు నవచారి గటివిధియన్ సమూహ్ భారత్ నిర్వాహకులు సంజీవ్‌కుమార్, సూర్యవంశీలు తెలిపినట్లు పేర్కొన్నారు. జూమ్ మీటింగ్ నిర్వహించి అవార్డు గ్రహితలకు పోస్టు ద్వారా అవార్డులను పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నాలుగో విడత ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొన్న బుక్క వేణుగోపాల్



ప్రజాసంగ్రామ యాత్రలో పాల్గొన్న బుక్క వేణుగోపాల్

**శంషాబాద్ సెప్టెంబర్12,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి రాష్ట్ర టిడిపి చీఫ్ బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్ర నాలుగో విడత సోమవారం ప్రారంభమైన సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకుడు బొక్క వేణు గోపాల్ బండి సంజయ్ కుమార్‌ను కలిసి సంఘీబావం తెలిపారు.బండి సంజయ్ కుమార్‌తో పాటు బిజెపి నాయకురాలు ప్రముఖ సీనినటీ విజయశాంతిని కలిసి ముచ్చటించారు. తెలంగాణలో బండి సంజయ్ పాదయాత్ర చేపడితే టిఆర్ఎస్ నాయకులు దడపట్టిందని సంజయ్ కుమార్‌కు లభిస్తున్న విశేష ఆదరణ చూసి వారికి నిద్ర పట్టడం లేదని బుక్క వేణుగోపాల్ పేర్కొన్నారు.త్వరలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీతో గెలిచి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెబుతుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ టిఆర్ఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై బిజెపిపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు చూస్తే వారి మతిభ్రమించినట్లు కనపడుతున్నదని పేర్కొన్నారు.

## యూటిఎఫ్ నాయకుల ముందస్తు అరెస్ట్



పోలీసులు ముందస్తుగా ఆరెస్ట్ చేసిన ఉపాధ్యాయ సంఘం నేతలు

**తాండూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆద్వర్యంలో ఈ నెల 13న మంగళవారం ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వడంతో ఉపాధ్యాయ సంఘం (యూటిఎఫ్) నేతలను పోలీసులు ముందస్తు ఆరెస్ట్ చేశారు. తాండూరు మండల యూటీఎఫ్ అధ్యక్షులు నారయణగౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, కార్యదర్శి తిరుపతిని తాండూరు పోలీసులు సోమవారం ముందస్తు ఆరెస్ట్ చేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా పోలీసులతో ఉపాధ్యాయ సంఘాల నాయకులను ముందస్తు ఆరెస్ట్‌లు చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, నియామకాలు వెంటనే చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పి అండ్ టి కాలనీ నూతన కమిటీ

**మేడిపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** పీర్జాదిగూడ నగర మేడిపల్లి పి అండ్ టి కాలనీ నూతన కమిటీ ఎన్నికయింది. పి అండ్ టి కాలనీ ఇంటి యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా జక్క సుధాకర్‌రెడ్డి ఎన్నికకాగా, ఎస్. సత్తయ్య ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సలహాదారులుగా జి. విజయ్‌కుమార్, బి. మోహన్‌రెడ్డి, డి. చ ంద్రభానునాయక్, కె. ఉపేందర్‌రెడ్డి, ఎ. నగేష్, ఉపాధ్యక్షులుగా జె. రాంచం ద్రారెడ్డి, కోలా శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా టి. చంద్రమౌళి, డి. పాండు, కె. సాయిబాబ, ఎం. వెంకటేష్‌యాదవ్, సంయుక్త కార్యదర్శులుగా కె. రజనీకాంత్‌రెడ్డి, కె. ప్రభాకర్, ఆర్. శ్రీనివాస్‌రెడ్డి, ఎస్. మదన్ మోహన్‌రెడ్డి, సాంస్క ృతిక కార్యదర్శులుగా అమృతారెడ్డి, దశరథ, లఖ్‌పతి నాయక్, పి. శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా సిహెచ్. క్రిష్ణయ్య, లీగల్ అడ్వయిజర్‌గా రమేష్‌కుమార్, కిషన్, కార్యవర్గ సభ్యులుగా శేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, అశోక్, బాలయ్య, సుదాకర్‌రెడ్డి, పృథ్వీపాల్‌రెడ్డి, రాంబాబురెడ్డి, క్రిష్ణమూర్తి, రాజేశ్ తదితరులు ఎన్నికైనట్లుగా సోమవారం మేడిపల్లి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి వెల్లడించారు. కాగా, కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి లడ్డూ వేలంలో రూ. 3.80లక్షలకు రేకులపల్లి మహిపాల్‌రెడ్డి దకి ్కంచుకున్నారని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న పి అండ్ టి కాలనీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తదితరులు